EGD. NO. M. 3152 | వెల 3 అణాలు | ESTD 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 7
★
15—2—52
శుక్రవారం

స్థాపకులు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# కమ్యూనిస్టులతో పొత్తు: ప్రజాపార్టీ విచ్ఛిత్తు?

## మద్రాసుసభలో కమ్యూనిస్టులతో కలవకూడదనేవారు 40 వున్నారట

ప్రకాశం పంతులుగారి పదవులవేట ఒకందాన పూర్తయ్యేట్టులేదు. కాంగ్రెస్ నెత్తిన చేయిపెట్టటంతో తృప్తిపడక, కంటికి పచ్చగా కనిపించే ప్రతి ఒక్కరినెత్తిన తన భస్మాసుర హస్తం ప్రయోగించి చివరకు వాతావరణంఅంతా యెరుపురంగులోకి దిగనరిగి, తన నెత్తిన గూడ తన చెయ్యేపెట్టుకొని కలియుగాంధ్ర భస్మాసురుడనిపించుకొనేట్లుంది.

కాంగ్రెసేతర శాసనసభ్యుల సమావేశ మంటూ ఒక సమావేశాన్ని మొన్న 12, 13, తేదులలో మద్రాసు మెమోరియల్ హాలులో జరిపారు. ఇందులో కమ్యూనిస్టుల ప్రాభల్యా హెచ్చు, తోడ్పాటు మొదటినుంచి కనిపిస్తూనే వుంది.

కమ్యూనిస్టులు చందప్రచంచులు. బ్రిటిష్ వారు నిర్బంధించి పరిపాలించటం తెల్సి కే, రష్యావారు నిర్బంధించి శిక్షించేదడంగూడా నే ఎరు. ఈ రెండు విద్యలను చక్కగా సమన్వయపరచి, యిరకులను అల్లరిపెట్టి, తాము మార్గం చెక్క చెదరకుండా — తాము మరింత బలంతో — బయటపడడంలో దిట్టలు. అందు కనే కాంగ్రెసేతర పార్టీల కలయిక స్థిరంగా వుండదనీ, వారు ప్రభుత్వం యేర్పాటుచేసినా, ఆ ప్రభుత్వం మూన్నాళ్లముచ్చటే అవుతుందనీ ముందుగానే తెలుసుకొన్నా, నిరాశ నిస్పృహ ముఖాల్లో కనిపించకుండా, ఆశాజ్యోతి నే ప్రకాశంగారికిచూపుతూ, అయిన్ను బుట్టలో వేసుకున్నారు. ఇవా మిగిలినవారెటుపోయినా ఫరవాలేదు అని వారిధీమా.

అందువల్లనే కాంగ్రెసేతరపక్షాల సమా ఖ్యలో కృషీకార్ పార్టీకి తావులేదని 'ప్రజా పలువురు ప్రముఖులు నిరసిస్తున్నారు.

కాని పదవీవ్యామోహాము, మాజీమంత్రులను కోర్టులో ముద్దాయిలుగ పెట్టి కేసులవిచారణ అనే బంధాలలో పడిపోయిన ప్రకాశంగారికి రాష్ట్రాన్నెదుర్కొన్న ప్రమాదంగాని, ప్రజల క్షేమాభసరాలుగాని అంతగా పట్టినట్లు కన్పించ టంలేదు.

కమ్యూనిస్టులతో కలసి పోవటమే భావ్యం అయిన మనస్తత్వంలో యీనా కర్గమంతా ప్రజా పార్టీకి ఒక గుడ్ బైకొట్టి, ప్రకాశం - కమ్యూ నిస్టుల అవకాశవాదపు పోయిలమీద నెత్తిన ఒక్క మొట్టికాదు మొట్టటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ విధంగా అరవ జిల్లాలోనుండి ఐదుగురు, ఆంధ్ర జిల్లాలనుండి 8, 9 మంది... మొత్తం దాదాపు 15 గురు ప్రజాపార్టీసభ్యులు ప్రజాపార్టీకి గుడ్ బైకొట్టి, కృషీకార్ పార్టీలో చేరగలరనివిశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తూంది.



## జవహర్‌పై విశ్వాసం

### ఏ అభ్యర్థి పొందనంతటి ప్రేమాభిమానాలు!

భారతప్రధాని జవహర్లాల్ నెహ్రూ, భారత దేశంలో ఏఅభ్యర్థిపొందని అత్యధికబలంతో పార్లమెంటుకు ఎన్నుకొబడ్డాడు. హిందూకోడ్ బిల్లునమన్యపై పండిట్జిని ఓడించాలని పట్టు బట్టిన అభివృద్ధి నిరోధకవర్గం కనుచూపు మేరలోగూడ కనబడకుండా పతనమైంది.

ఓట్లవివరాలివి

| | |
|---|---|
| జవహర్లాల్ ... | 2,33,571 |
| ప్రభుదత్తబ్రహ్మచారి... | 56,718 |

వీరుగాక మరిముగ్గురు అభ్యర్థులున్నారు.

# గవర్నర్ పాలనకంటే మిశ్రమ మంత్రివర్గానైనా స్థాపించడమే కాంగ్రెస్‌కు గౌరవప్రదం

...కన్పించటంలేదు. పాలి యిట్టి కొన్ని తిరిగేసి చూచినా అది దుస్సాధ్యమౌతాన్నది.

### అసలుకు మోసం

ఇది యిట్లావుంటే మొన్న కాంగ్రెసేతర సభ్యుల సమావేశానికి హాజరైన 170 మందిలో దాదాపు 40 మంది ఆ సమాచా చూడటానికి ఇష్టపడనివారే గాని, ప్రకాశంపైగాని, కమ్యూనిస్టులపైగాని వారికి మోజు లేకలేదట. స్వతంత్రులు గాని, టాయిలర్స్‌పార్టీ గాని, కామన్‌వీల్ వారు గాని మొత్తం దాదాపు 30 మంది కమ్యూనిస్టులతో పొత్తుకూడదని తీర్మానించుకొనిగూడ,

— 4 వ పేజీలో

# ప్రకాశం ప్రభుత్వం అనిపించుకొను ఉబలాటం

శక్తి? ముందుగానే ఘోషించింది ఇది క్షేమ మంలో, దూరదృష్టిరహితంగా అన్నమాట గాదు. ఇలా అనటంలో వారి ఆలోచనఒకటే. ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు, కమ్యూనిస్టులకు బలమైన శత్రువు ఆచార్య రంగా, వారిలోకపార్టీ కాబట్టి, కాంగ్రెస్ ఇది వరకే అప్రతిష్టపాలైనది కాబట్టి, ప్రకాశం గారిని ఆధారంగాపెట్టుకొని రంగాగార్ని దెబ్బతీయ జూస్తున్నారు.

శ్రీ ప్రకాశం గారు యీవిధంగా అధ్య క్షంలో పడిపోయి కమ్యూనిస్టుల ఘోషలో కి మోసపోయి 'ప్రజాపార్టీకి మూలస్తంభాలనదగు

మొన్నటి మద్రాసు సభలలో ప్రకాశంగారి ఆలోచన ఒకటే. కాంగ్రెస్‌కన్నా పెద్దపార్టీ నాయకుడనిపించుకొంటె ప్రభుత్వనిర్మాణానికి కాంగ్రెస్‌కన్నా ముందుతన్నే ఆహ్వానించ వలసియుంటుందని, అపుడు పూర్తి మెజా రిటీ లేకపోయినాసరే ముందు ప్రభుత్వం యేర్పరిస్తే, ఆ తర్వాత శాసనసభ సమావే శాలు రెండు, మూడు నెలలు వాయిదావేసి యీలోగా బలం 'పుంజు'కోవాలని వారిఆశ.

ఈ ఆశతోనే, కాంగ్రెసులో మెరక వారి కోసం వెతుకుతున్నారు! పదిమందిలో కాం గ్రెస్‌నుండి బయటకువచ్చేస్తే ఒక మంత్రి పదవి యిస్తామని యెరవేస్తున్నారు. ఈ వివరణం వింటే రేడియం పాటే అయిపోయింది మద్రాసులో!

కాని పదిమందిని కూడగొని బయటకు కట్టగా తెచ్చేగల కాంగ్రెస్‌వాది యెవ్వరూ...

రామమూర్తిచే స్థాపించబడిన క్రొత్త హోటల్

టవునుహాలుకు ఎదురుగావుండు "యమునాబిల్డింగ్స్" మిద్దెపైన

జయలక్ష్మి విలాస్

[ మాంసాహార భోజనశాల ]

★ ప్రతిరోజు : పలావ్ - కుర్మా - పరోటా.

★ ప్రతిఆదివారం: కోడి పలావ్.

రుచికరమైన పదార్థాలు, పరిశుభ్రమైన వంట.

ఒక్కసారి విచ్చేయండి!

యస్. రామమూర్తి,
ప్రొప్రయిటరు.

[illegible]

# ఇండియావంటి ప్రజాస్వామిక దేశాలు ట్యూనీషియా పక్షాన వుండగా-అమెరికా ఫ్రాన్సును ఏమి ఆదుకొంటుంది?

పాశ్చాత్య సామ్రాజ్యవాదానికి గోరీ కట్టడం ఎక్కడ జరగడం — అటు దూరప్రాచ్యంలోనా? లేక, ఇటు మధ్యప్రాచ్యంలోనా? - అని పరిశీలకులు తరుచు ప్రశ్నిస్తూవుంటారు. జరిగిన చరిత్రలో ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరం లేకపోయినా, జరుగుతున్న చరిత్ర దీనికి సూచనమాత్రంగా జవాబిస్తూవుంది.

అటు దూరప్రాచ్యంలోనూ, ఇటు మధ్యప్రాచ్యంలోనూ కూడా పాశ్చాత్యసామ్రాజ్యవాదం తీవ్రమైన ఆ ఘాతాలను తింటూవుంది.

మధ్యప్రాచ్యం అంటే, అరబ్ జాతీయులు విస్తరించివున్న విశాలభూఖండమంతా, తరుచుగా బ్రిటిష్, ఫ్రెంచి, స్పానిష్, ఇటాలియన్, జర్మన్ సామ్రాజ్యవాదుల చేతిలో మగ్గుతూవుంది. మధ్య ఆసియా భూభాగంలోని, ఉత్తర ఆఫ్రికా భూభాగంలోని ఈ సామ్రాజ్యవాద గ్రస్తమైన ప్రదేశంగా వుంది. అటు పశ్చిమాన మొరాకో మొదలు ఇటు తూర్పున పర్షియా వరకుగల వివిధ దేశాలలో ఈ సామ్రాజ్య వాదుల పీడాలు అనేక రూపాలలో పాదుకొని వున్నాయి.

బ్రిటిష్ రాజ్ఞి ఎలిజబెత్, ఎడమవైపు ఆమె భర్త ఎడింబరో ప్రభువు



# ట్యూనీషియాలో ఫ్రాన్సుకు సుడిగుండం!

## సన్నగిల్లుతున్న సామ్రాజ్యవాదం

దూరప్రాచ్య ఉదంతాన్ని అటుంచి ప్రస్తుతం మధ్యప్రాచ్యంవైపు దృష్టిని మరల్చినట్లయితే - ఈ ప్రశ్నకు కావలసినంత ప్రత్యుత్తరం లభిస్తుంది.

అయితే, ప్రపంచంలో పరిణామ శక్తులు మేల్కొన్న తరువాత ఈ మధ్యప్రాచ్య ముస్లిమ్ జనానీకం కూడా కొంచెం కన్ను విప్ప నారంభించింది.

అలా కన్ను విప్పినదానిఫలితమే ఈనాడు అరబ్ దేశాలన్నిటిలోనూ మొలకెత్తుతున్న స్వాతంత్ర్యోద్యమాలు, సంఘర్షణలూను!




పర్షియా, ఇరాక్, ఈజిప్టులలో బ్రిటన్‌పై జేసిన ఎదురు సవాళ్ళవల్ల బ్రిటన్‌కువున్న అర్థిక ప్రతిష్టపై తీరని దెబ్బ తీసింది. బ్రిటన్‌కు "అద్దెం పెట్టేవాని తమ్ముని"లా వుంటున్న ఫ్రాన్సుకూడా ఆయాతావులలో, బ్రిటన్‌తో పాటు తన్నులు తగులుతూ వుండటము, బ్రిటన్ కంటె ఫ్రాన్సు ఆ సంఘర్షణలలో విశేషంగా దెబ్బతింటూ వుండటము జరుగుతుండటం కద్దు. పర్షియా, సూయజ్ కాలువల కంపెనీలలో ఫ్రాన్సుకు ఆదిలోవున్న భాగస్వామ్య ప్రాబల్యం క్రమేణా తగ్గి అవటం అనివార్యమై వుంటూ, ఫ్రాన్సు ఆర్థిక ప్రతిష్ట కాలక్రమాన బ్రిటన్‌కు అమ్ముడుపోయింది.

అయితే, సూయజ్, ఇరాక్ పర్షియాలవంటి తావులలో ఫ్రాన్సు ప్రతాపం తరిగిపోయినా, లిబియా, ట్యూనీషియాలలో ఇంకా తగ్గిపోలేదు- ప్రస్తుతం ట్యూనీషియాలో ఫ్రెంచి సామ్రాజ్యవాదం కదంతొక్కుతూవుంది—ఫ్రాన్సుకు ప్రపంచంలోవున్న వలస రాజ్యాలలో చెప్పుకోదగ్గవి, అటు దూరప్రాచ్యంలో ఇండోచైనా, ఇటు ఉత్తర ఆఫ్రికాలో ట్యూనీషియా.

## ట్యూనీషియా

ఆఫ్రికా ఉత్తరాన సరిహద్దు గుంటలా వున్న అరబ్ దేశం ట్యూనీషియా!

వైశాల్యం: 48000 చ॥ మైళ్ళు.

జనాభా: 28,00,000 — వీరిలో 108,000 ఫ్రెంచివారు, 95,000 ఇటాలియనులు, 8000 మాల్టావారు, మిగిలినవారు అరబ్ జాతీయులు. కాని, ఇటలీ ప్రభుత్వం వద్దనుంచి లెక్కల ప్రకారం ఇటాలియనులే అటు ఫ్రెంచివారి కంటె హెచ్చుగా వున్నారని తేలుతుంది. ఈ జనాభా అంకెల విభేదాలవల్లనే కాబోలు, ట్యూనీషియాలో ఇటాలియనులకు పౌరసత్వ వాస్తవం నిరాకరించటం ఫ్రాన్సు చాలా అత్యంత రాజు పెట్టింది.

ట్యూనీషియా అంతా కూడా "బే" అను నామమాత్రపు అరబ్ అధికారి పరిపాలనలో వున్నట్లు ప్రకటిస్తూ ఫ్రాన్సు, అధికారాన్నంతా తన రెసిడెంట్ జనరల్ చేతిలో పెట్టుకున్నది. ఇతడికి ఒక సలహాసంఘం వుంది. అందులోని పదకొండుగురు సభ్యులలోను ఎనమండుగురు ఫ్రెంచివారు. ఈ రెసిడెంటు జనరల్ అధికారముతో ఫ్రెంచి ఉద్యోగశాఖలలోంచి నడుస్తూవుంటుంది.

మొన్న మొన్నటివరకు ఈ సలహాసంఘ సభ్యులకు నియామకమే గాని ఎన్నిక అంటూ ఏర్పడివుండలేదు. ఇప్పుడైనా ప్రత్యక్ష ఎన్నిక ద్వారా కాకుండా దేశంలోని ధనికవర్గాల పరోక్షపు ఎన్నిక ద్వారా ముగ్గురు అరబ్ జాతీయులు సలహాసంఘ సభ్యులుగా నియమింపబడుతున్నారు.

పరిపాలనలో ప్రజలకు పాలు లేకపోవడం వల్ల దేశంలో ఉద్యమాలు మొలకెత్తాయి.

## 'బర్గాబా' జాతీయోద్యమాలు

ట్యూనీషియాకు సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చి అటునుండి ఫ్రాన్సు తరలిపోవాలనే నినాదం తలయెత్తి సుమారు పాతికేళ్లు దాటిపోయాయి. కాని, ఫ్రాన్సు అనుసరించిన సామ్రాజ్య విధానంవల్ల ఈ జాతీయవాదులలోకూడా మూడు బలమైనవర్గాలు తలయెత్తాయి. "పాత డెస్టోర్" వర్గం, "కొత్త డెస్టోర్" వర్గం, "సోషలిస్ట్ రిఫారం పార్టీ" అనేవి మూడింటిలోను, "సోషలిస్టు రిఫారం పార్టీ" దేశంలో ఎక్కువ పలుకుబడి పొందింది. కాన్ని కొత్త డెస్టోర్ వర్గంలో కలిసిపోయింది. దీని నాయకుడు "హబీబ్ బర్గూబా" ట్యూనీషియాను

—తరువాత 10 వ పేజీలో

# నియంతృత్వపథంలో కామ్రేడ్ ఖండపల్లి!

## ఇష్టాగోష్ఠి

క్రోలనార్

నీవు ఒకందుకుపోస్తే, నేను ఒకందుకు రాసుకున్నానే అన్నాడట! వెనకటి కొకడు.

సరిగా అట్లాగేవుంది ఖండపల్లి ప్రవర్తన అంతా!

కృష్ణారావుగారు ఈర్ష్య, ద్వేషము అనే నెగటీవ్ విలక్షణాలే ప్రాతిపదికగా ఎన్నికల ప్రచారం సాగించి ఎలెక్షన్ సాగరంలో యీదుకుంటూ ఒడ్డున బడ్డారే గాని, నిర్దిష్టమైన, పాజిటీవ్ కార్యక్రమంగాని ప్రణాళికగాని యెన్నికల కాలంలో ఆయన బయటపెట్టనే లేదు.

ఒకటేరే కాగితాలమీద యెక్కడయినా రికార్డుకోసం అచ్చు వేయించియుంచినా, వాటికి తగినంత ప్రాముఖ్యతయిచ్చి ప్రచారం సాగించలేదు. ప్రణాళికంగా రచించేది ఒక కాగితం—అది యే కాగితమైనా గాని — చిక్కిందిఅంటే, దాన్నో దస్తావేజుగా భావించి, అవసరమైనప్పుడు దాఖలుచేస్తానన్నట్లుగానే, కృష్ణారావు గూడ అవసరమొచ్చినప్పుడు, దాఖలుచేస్తారేమో ఆ కరపత్రాలు! అంతేగాని ప్రజల ముఖం మాత్రం చూడలేదాయా కరపత్రాలు; ప్రణాళిక! కాంగ్రెస్‌వాదుల కీచులాట, ప్రజలలోని కాంగ్రెసు ప్రభుత్వవ్యతిరేకత, అమాయకుల అడియాసలు, వీటన్నిటినీ స్వప్రయోజనార్థం వుపయోగించుకోగల్గిన చాకచక్యము అందరు కమ్యూనిస్టులకో పాటు, కేలిమునుగు

పించుకోవాలను. ద్వేషము యెల్లకాలము ఒకే స్థాయిలో వుండదు. రైతు కొద్దిగానైనా గాకే. కండ్లు పులుముకొని, పరిశీలించి చూచి, పరిసరాలు, వాతావరణముల ప్రభావాన్ని గుర్తింతురు. పరిసర వాతావరణములబట్టి మనిషి మార్పు చెందుతూంటాడు. దృక్పథముగూడా పరిణామం చెందుతూంటుంది. అంతేగాని యెల్లకాలం శిలలాగా, మార్పులేకుండా వుండలేడు కదా?

"కొన్ని చారిత్రక పరిస్థితులలో వ్యక్తుల పాత్రలు మారుతుంటాయి. అది అసహజం గాదు: స్వాభావికము, మరియు ఔచిత్యదర్శనానికి సూచనగూడా"

—కారల్ మార్క్స్ నీతిబోధకత్వం

రావికన్నా, 'ప్రజావిద్రోహి' నే ప్రశంసించలేని, దుర్మార్గాన్నే తానూ నడపుతూంటే, ఆతడు సరియైన నాయకుడెట్లు కాగలడు? యిది తెలిసి గూడ ఈ చెరవంతా పడలేక నే 'ప్రతోద్వార పథము' నే అనుసరిస్తున్నాడు కామ్రేడ్ ఖండపల్లి. ఎందుకంటావా అంటే వచ్చుకొనాడు నాయకత్వంకే —నిజమైన నాయకత్వానికి గాదు.

ప్రజలలో ధనిక భూస్వాములు, వారి తమ దగ్గరలకల ద్వేషాన్ని మరింత రెచ్చగొట్టటం ద్వారా, తాను కాప్యులర్ గావాలనే తాపత్రయముకో తానూ ఆ ప్రతోద్వార పథముకే పోవటంగాక, ఆ పథంలో అగ్రగామిత్వం వహించాడు.

ఆయన గావించిన యీ క్రింది ప్రకటన నియంతృత్వ పరిణామం గాక అన్యమవుతుందా?

'ధనిక భూస్వాములకు, వారి యేజంట్లకు ఓట్లులేకుండా చేయాలి. వారయెన్నికలలో అభ్యర్థులుగా నిల్చుటకువీలులేకుండాచేయాలి. ఇట్టి మధ్యయుగపు ప్రతీపోత్తులుల కలయికలతో యేర్పడ్డ పార్టీ ముఠాలు, గ్రూపులు వీటినన్నిటినీ నిషేధించి, న్యాయస్థానాల యెదుట విచారించాలి.''

యెన్నికలలో రెచ్చగొట్టిన ప్రతోద్వారాన్ని వైషమ్యాన్ని ఈ విధంగా మరింత రెచ్చ

> ### పంజాబ్‌లో కమ్యూనిస్టుల డిపాజిట్ ఎగిరింది!
>
> తూర్పు పంజాబ్ స్టేట్ అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ 31 స్థానాలలో తన అభ్యర్థులను పెట్టింది. కాని అందులో 21 మంది డిపాజిట్లు ఎగిరిపోయాయి! ఆరాష్ట్రం మొత్తం మీద పోలయిన 40,58,337 ఓట్లలో, కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా పడ్డఓట్లు 190 వేలు మాత్రమే!
>
> కమ్యూనిస్టుపార్టీకన్నా జనసంఘం, అకాలీదళ్ (రైతులసంఘం) అకాలీ దళం, ఇండిపెండెంట్లు మెరుగనిపించారు ఆరాష్ట్రంలో.
>
> రాష్ట్ర శాసనసభ 126 స్థానాలలో కాంగ్రెస్‌కు 98 స్థానాలు వచ్చాయి. పంజాబ్‌లో పోలయిన మొత్తం ఓట్లలో సగం ఓట్లకంటే కాంగ్రెస్‌కు వచ్చాయి.

## రైతువర్గాన్నే తుదిముట్టించే కుటిల రాజనీతి!

ఈర్ష్య, ద్వేషములు. అసియాస ప్రాతిపదికపై పొందిన ప్రజాసానుభూతిపటువు తప్పకుండా దూరమౌతుంద్వారా, ప్రజాప్రాతినిధ్యత్వమను కొంతకాలం నిల్పుకోవాలని కృష్ణారావుగారి ఆశ. ఆశయము.

దానికి ఆయన అనుసరించేపంథా ఈర్ష్య, ద్వేషానుగుణమైన సమన్వితమైనదిగా యింతకంటే మెట్లు కాగలదు?

గొట్టుటద్వారా నిర్మాణపథంనుండి ప్రజలను దూరంచేసి, తద్వారా మాధవ్రతానికంటె నాయకత్వాన్ని నిలకొల్పుకోవాలనే స్వార్థ కాంక్షతో ఖండపల్లి యీ ఆకృత్యానికి ఒడిగట్టుతున్నాడు.

•• •• ••

అంతేగాదు—దీనివెనుక దూరపు, దురాలో

చనతో గూడిన రాజకీయపు కొంపె ఎత్తుకూడ వుంది. అది ఆయన కండ బద్దలుకొట్టి చెప్పకపోయినా, ఆయన మాటలు. ఆయన పితూరి కుట్రలచరిత్ర అనుభవములను సమన్వయించుకుంటే, అసలురంగు దాపరికంలేకుండా బయటపడుతుంది!

—గొరవ 9వ పేజీలో

## చైనా, రష్యాలచరిత్ర పల్లింపు! రైతాంగానికి కనువిప్పు!!

లోని కామ్రేడ్ ఖండపల్లి విజయానికిగూడ కారణభూతమైనాయి!

•• •• ••

ఈ విధమైన నెగటీవ్ శక్తుల పరిణామ, ప్రాబల్యములవల్ల లభించిన విజయం సుస్థిరమని

> ### సౌరాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ గోవిందకొట్టింది!
>
> —O—
>
> తెలియచేస్తున్నాంటూ. సౌరాష్ట్రం లోని 60 శాసనసభా స్థానాలలో 11 కి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను పెట్టింది. దేశకొర్రెహాలకు, గొంతుకోతరాయుళ్లకు, ఎలా బుద్ధిచెప్పాలో ఆ ప్రజలకు బాగా తెలిసినట్లే బాటగట్టి 11 మంది కమ్యూనిస్టులలో 9 మంది డిపాజిట్ గోవింద కొట్టింది, మాస్కోరాగను ప్రతులకు యీ దేశంలో తావులేదని చాటారు; ఒక్క కమ్యూనిస్టు అభ్యర్థియైనా ఎన్నికలలో గెలవలేదు. సౌరాష్ట్రం సర్దార్ పటేల్ కీర్తిని నిలబెట్టింది.

బ్రాడ్‌గేజిమీద నడుస్తూవున్న బండినెత్తి మీటర్‌గేజిమీద పెట్టినడిపిస్తే బోల్తాపడదా? అదేవిధంగా నెగటీవ్ విలక్షణాలైన ఈర్ష్య, ద్వేషాలు ప్రాతిపదికగా జరిపిన చపలబాదు ప్రచారం ఫలితంగా పొందినవిజయాన్ని పాజిటీవ్ పథంలో స్థిరపరచుకోవటం అత్యంతకష్టతరం!

•• •• ••

గాంధీజీ అన్నట్లు కల, మతకలహాలను ప్రకోపింపచేయటం సులభమేగాని వాటిని అదుపులో పెట్టటం అంత తేలికయినపనిగాదు. ఒక్క కలుషిత కర్మాలనిమాయమేగాదు: ఏదు ప్రస్వభావమైనా అంతే. చెడ్డగుణాలు అబ్బినంత తొందరగా మంచిగుణాలు అబ్బవని మనవారు పెద్దవారై సిద్ధాంతీకరించాలంటారా? అట్లే, ఈర్ష్యాద్వేషానూయలనే దుర్మార్గం నుండి, నిర్మాణాత్మక దృక్పథం అనే సన్మార్గానికి జనులను మరల్చటం అత్యంతదుస్తరం.

ఐతే ఎంత దుస్సాధ్యమైనా, అసాధ్యంగా గానే ఆత్మవిశ్వాసంతో నిజమైన నాయకులైన వారు, ప్రయత్నిస్తుంటారు.

అంతేగాని అందులోని బాధలన్నీ భరించే


## కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



## ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును పరిమళ రంజితము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co, BOMBAY.

# చిత్రజగత్

ఈవారంనుండి 'చిత్రజగత్' శీర్షికను, సినిమా రంగంతో సన్నిహితపరిచయమున్న రచయిత నిర్వహిస్తున్నారు. ప్రతివారం మద్రాసు చిత్రసీమలోని వింతలు, విశేషాలు, వార్తలు, ప్రశ్నలు సమాధానాలు, అనేక చిత్రాలుఉంటాయి. పాఠకులు తమ ప్రశ్నలను మా ఆఫీసుకు పంపగోరుతాము. —సం. జ. రై.

## మద్రాసు చలనచిత్ర మహోత్సవం

ఎనిమిదవ తేదీ సాయంకాలం ప్రపంచ చలనచిత్ర పరిశ్రమా ప్రారంభోత్సవం — తేనాంపేట కాంగ్రెస్ గ్రౌండ్స్‌లోని - సినీ టెక్నీషియన్స్ సినిమా ఎయిర్ థియేటర్‌లో ప్రారంభించబడింది. నటీనటులు, ఫిలిం పారిశ్రామికులు, ప్రముఖులు, జర్నలిస్టులు మొదలైనవారి దగ్గో ఈ ప్రారంభోత్సవానికి వచ్చారు. ఎటుచూసినా ఆ ఆనంద కోలాహలం ఇంతా అంతా అని చెప్పడానికిగాని, మాటలలో వర్ణించడానికిగాని శక్యంకాదు.

సాయంకాలపు చిత్రసౌంధర్యతో ఆకాశం, ఒక సుందర చిత్రంలావుంది. తెల్లని తెర ముందున్న స్టేజిమీద, వరుసలుతీరి కూర్చున్న

### * * 'మల్హార్' * *

విదేశ ప్రముఖ ఫిలిం వ్యక్తుల్ని చిన్న పూల పేటల పరిమళం సున్నితంగా వ్యాపిస్తున్నాయి. నవ్వుతూ కూర్చున్నారు ఆ విదేశ ఫిలిం రాయబారులు.

"హే భారతజననీ, స్వర్గానికన్న మిన్నయినదానిని" అన్న ప్రార్థనాగీతంతో చలనచిత్రోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. మాధుర్యంపూరిగొంతు మాధుర్యానికీ, తెలుగుభాషయొక్క సంగీత మార్దవానికీ-అబ్బురపడిపోయి చెవులు విప్పుకొని విన్నారందరూ.

ఫిలిం సెన్సార్ బోర్డు అధ్యక్షుడయిన మిస్టర్ అగర్వాలా — విదేశాలనుంచివచ్చిన చలనచిత్ర ప్రతినిధులకు, సభాసదులకు హృదయపూర్వక స్వాగతంచెప్తూ — ప్రపంచంలోని నూతన మోస్తరు చలన చిత్రకళా ఖండాలను దర్శించడానికీ, విదేశాల్లో వెల్లివిరిసిన విజ్ఞానసంపదని గుర్తించడానికీ, ఇతరభాషల కళాకారుల్ని గురించి తెలుసుకోడానికీ — ఈ ఉత్సవం ఏంతగానో ఉపయోగపడుతుందని ప్రసంగించారు. ఈ చలనచిత్ర విదేశ రాయబారుల దగ్గరనుంచి, బొంబాయి ఫిలింవ్యక్తుల యెన్నో విషయాలను తెలుసుకున్నట్లే-మద్రాస్‌వారుకూడా తెలుసుకుంటారని ఆశిస్తున్నానని శ్రీ అగర్వాలా చెప్పారు.

మద్రాసుశాఖ, ఉత్సవనిర్వాహక సంఘ సభ్యుడూ, దక్షిణభారత చలనచిత్ర వాణిజ్య మండలి సభ్యుడూ, అయిన శ్రీ ఏ. రామయ్య గారు - దక్షిణభారత ఫిలింపరిశ్రమ నేటిఉత్సవం స్వర్ణాక్షరాలతో లిఖించతగినదివసం అన్నారు. దేశదేశాల ఫిలిం ప్రముఖులమధ్య - సన్నిహితత్వాన్నీ, సహృదయత్వాన్నీ పెంపొందించడానికి ఈ ఉత్సవం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు.

నాలుగు మొనలుగల ముత్యాల గులాబీ హారాన్ని శ్రీనివాస రాఘవన్ తెచ్చుకొని రాగా, శ్రీమతి జి. వరలక్ష్మి కష్టంమీద ఆ హారాన్ని అందిపుచ్చుకొని, జస్టిస్ రాజమన్నార్ మెళ్లో వేసింది. సభాసదులందరూ, చప్పట్లు కొడుతూ, చిరునవ్వు పట్టుకొని నవ్వుతున్నారు. ఆ కుతూహలంవినిమానిని.

అసలైన ఆ గులాబీల హారాన్ని మెల్లిగా బల్లమీదపెట్టి, నవ్వుని ఆపుకుంటూ- మద్రాస్ ప్రధాన న్యాయమూర్తి రాజమన్నార్-ఉత్సవానికి ప్రారంభోపన్యాసం చెయ్యడానికి 'మైక్' ముందుకి వచ్చారు.

ఆయన ఎంతో సమయోచితమైన ఉపన్యాసం చేశారు. కొత్తకొత్త ఫిలిం పారిశ్రామికుల్ని ఆంధ్రదేశంలో కాపాడవలసిన మాటా, కళాకారిణులు పూలా పువ్వులు అయ్యే కళాకారులను సమర్పించాలనే పవిత్రోద్దేశ్యంతో మన పారిశ్రా

—7వ పేజీలో




'ఇంటా బయటా అంటుకువున్నది అంటుకుతిరగా లేదు'— విజయావారి 'పెళ్ళిచేసిచూడు' చిత్రంలో ఎన్. టి. రామారావు పాత్ర!


నెల్లూరు క్రొత్తహాలులో

విశాలాంధ్రలోని అన్ని ముఖ్య కేంద్రాలలో

= నేడే విడుదల =



## త్వరలో

## నెల్లూరు -- శేష్‌మహల్

| | | |
|---|---|---|
| దుర్గాకళామందిరం | — | విజయవాడ |
| రత్నాటాకీసు | — | తెనాలి |
| సరస్వతీపిక్చర్ ప్యాలెస్ | — | గుంటూరు |
| సరస్వతీ | — | విశాఖపట్టణం |
| మినర్వాటాకీసు | — | బందరు |
| క్రౌన్‌టాకీసు | — | కాకినాడ |
| మారుతీటాకీసు | — | భీమవరం |
| పాండురంగాటాకీసు | — | ఏలూరు |
| శ్రీ కృష్ణాసినిమా | — | విజయనగరం |
| అశోక్ మహల్ | — | రాజమండ్రి |
| శ్రీనివాససినిమా | — | గుడివాడ |
| శ్రీ శాయిబాబా టాకీసు | — | కర్నూలు |
| ప్రభాత్ టాకీసు | — | బళ్ళారి |

★

** విజయా విడుదల **

# వస్తున్నారు! వస్తున్నారు!



వెంకయ్య పుష్పలత రామారావు వరలక్ష్మి, జోగారావు సావిత్రి

విజయ వారి **పెళ్ళి చేసి చూడు** లో

మిమ్మల్ని రంజింపజేయడానికి త్వరలోనే వస్తున్నారు

దర్శకుడు.... ప్రసాద్ •• నిర్మాతలు..... నాగిరెడ్డి - చక్రపాణి


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Taipparajuvari St., Nellore.